www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 21 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

న్యాయం, ధర్మం కోసం
పోరాడుతున్నా

హత్య రాజకీయాలు అంతం కావాలి

ర్యాలీలో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

కడప ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

నామినేషన్ అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్. షర్మిల

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/కడప/వేంపల్లె

న్యాయం, ధర్మం కోసం పోరాడుతున్నానని, ఈ పోరాటంలో ప్రజలంతా నాకు అండగా నిలవాలని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల కోరారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించకండి, హత్య రాజకీయాలను ఓటు అనే ఆయుధంతో అంతం చేయాలని పేర్కొన్నారు. శనివారం కడప పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కడప నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప ప్రజలు ఇంకా వైఎస్ఆర్, వివేకాను మర్చిపోలేదన్నారు. ఈసారి వాళ్లను గుర్తు పెట్టుకుని తనకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తారని నమ్మకంతో ఉన్నానని చెప్పారు. కడప ప్రజలు న్యాయం వైపు ఉన్నారా? నేరం వైపు ఉన్నారా? మీరే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇటీవల జరిగిన పరిణామాలు ఆంధ్ర రాష్ట్రం మొత్తం గమనిస్తుందన్నారు. ఛార్జ్‌షీట్‌లో ఉన్న అంశాలను మాత్రమే మేము మాట్లాడుతున్నామన్నారు. లేని అంశాలు మాకు తెలియని అంశాలు అని చెప్పారు. మాకు తెలిసినవి సిబిఐ సాక్ష్యాధారాలతో బయట పెట్టినవేనన్నారు. ఆ విషయాలు మాత్రమే మేము ప్రస్తావన చేస్తున్నామని తెలిపారు. ప్రజాకోర్టులో న్యాయం అడుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఇది రాజకీయం ఎలా అవుతుంది, సునీత హక్కును వాడుకుంటుంది, ఇది తప్పు ఎలా అవుతుందని పేర్కొన్నారు. వివేకా కుమార్తె సునీత మాట్లాడుతూ ఐదేళ్ల కింద వైఎస్ వివేకాను క్రూరంగా దారుణంగా హత్య చేయడం దారుణమని తెలిపారు. కడప కాంగ్రెస్ అభ్యర్థి ఆఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ 25 ఏళ్ల పాటు వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడిచానని, ఆయన మరణం తర్వాత ఆయన కుమారుడు స్థాపించిన వైసిపిలో పనిచేశానని, పదేళ్లుగా తనకు అన్యాయం చేశారని తెలిపారు. పదేళ్ల తర్వాత తిరిగి కాంగ్రెస్ చేరడం, సొంతింటికి వచ్చినట్లు ఉందన్నారు. కార్యక్రమంలో పిసిసి మీడియా అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, డిసిసి మాజీ అధ్యక్షులు నజీర్‌అహ్మద్, సంఘసేవకులు సలావుద్దీన్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు 2లో

తండ్రి సమాధికి నివాళులర్పిస్తున్న షర్మిల

ముగ్గురు పిల్లలతో సహా
తల్లి ఆత్మహత్య

మృతి చెందిన తల్లీ బిడ్డలు

కుటుంబ కలహాలే కారణం

చిలకలూరిపేటలో విషాదఛాయలు

మృతులు నాగమణి, నవ్యశ్రీ, దినేష్, జాహ్నవి (ఫైల్‌ఫోటో)

నేటి కాలంలో చిన్నపాటి కారణాలతో, క్షణికావేశంలో చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చిన్న అపజయాన్నీ తట్టు కోలేక పోతున్నారు. ప్రేమ విఫలమైందని ఒకరు, పరీక్షలో తక్కువ మార్కులు వచ్చాయని మరొకరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు, భార్యాభర్తల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు వచ్చాయని, కుటుంబంలో సమస్యలను తట్టుకోలేక చాలా మంది ప్రాణాలు తీసుకుంటున్నారు. కారణం ఏదైనా విలువైన జీవితాన్ని అర్థాంతరంగా ముగిస్తున్నారు. ఫలితంగా అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలతో తమను నమ్ముకున్న వారిని విషాదంలోకి నెట్టేస్తున్నారు. అన్నమయ్య జిల్లా గాలివీడులో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ కలహాలతో ఓ తల్లి తన ముగ్గురు పిల్లలతో కలిసి గాలివీడులోని వెలిగల్లు ప్రాజెక్టు వద్ద గండిమడుగులో దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాశక్తి-గాలివీడు

స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాలివీడులోని చిలకలూరి పేటకు చెందిన వేముల నాగమణి (30), వేముల విక్రమ్ భార్యాభర్తలు. వీరికి నవ్యశ్రీ (10), దినేశ్ (6). జాహ్నవి (3) అనే ముగ్గురు పిల్లలు. విక్రమ్ ఆటో నడపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చాలీచాలని కుటుంబ ఆదాయంతో తరచూ ఇంట్లో గొడవలు జరిగేవి. ఇదే విషయమై శుక్రవారం రాత్రి భార్య నాగమణితో 2లో

మందకొడిగా నామినేషన్లు
2లో

కొండెక్కిన చికెన్ ధరలు
5లో

ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి
8లో

7లో

'ఉక్కు'పై ఉభయ పార్టీల వైఖరి ప్రకటించాలి

- ఉక్కు సాధన ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బి.నారాయణ

సదస్సులో మాట్లాడుతున్న అధ్యక్షులు నారాయణ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై ఉభయపార్టీలు తమ వైఖరి ప్రకటించాలని ఉక్కు సాధన ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బి.నారాయణ పేర్కొన్నారు. శనివారం ఉక్కు సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన ఇరు పార్టీలు శంకుస్థాపనలతో ప్రజాధనం వృథా చేశాయని పేర్కొన్నారు. విభజన హామీలలో ప్రధానమైన రాయలసీమ నడిఒడ్డున కడప జిల్లాలో నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కేంద్రంలోని బిజెపితో లోపాయకారిగా వ్యవరించి ప్రజలకు తీరని ద్రోహం చేశారని తెలిపారు. ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలో నిర్మించడం వల్ల 30వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, పరోక్షంగా మరో 70వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తాయని చెప్పారు. ఉక్కు పరిశ్రమ నిర్మిస్తే కరువును ప్రాలదోలవచ్చు, వలసలను నివరిం చవచ్చున్నారు. అవసరమైన ఇనుపఖనిజం పక్కనే ఉన్న బళ్లారి జిల్లాలో 2467 మిలియన్ టన్నులు లభ్యమవుతుందని పేర్కొన్నారు. బళ్లారి నుంచి జమ్మలమడుగు కేవలం 185 కిలోమీటర్లు మాత్రమేనని తెలిపారు. అవసరమైన మిగతా ఖనిజాలలో 2లో

ముగ్గురు పిల్లలతో సహా..

(మొదటిపేజీ తరువాయి) విక్రమ్ ఘర్షణ పడ్డాడు. గొడవ పెద్దది కావడంతో తన పిల్లలతో కలిసి నాగమణి ఇంటి నుంచి బయటకు వచ్చింది. ఈ పరిణామాలతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె వెలిగల్లు ప్రాజెక్ట్ వద్ద ఉన్న గండిమడుగులో పిల్లలతో పాటు కలిసి అందులో దూకింది. గండిమడుగు ఒడ్డున ఉన్న చెప్పులు, సెల్ ఫోన్‌ను గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారి కోసం గాలించగా మృతదేహాలు లభ్యమయ్యాయని చెప్పారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించామని తెలిపారు. దీనిపై మృతురాలు నాగమణి తల్లి రమణమ్మ, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్ ప్రసాద్ పేర్కొన్నారు. భర్త విక్రమ్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు వివరించారు. ఈ ఘటనతో చిలకలూరిపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

న్యాయం, ధర్మం కోసం..

(మొదటిపేజీ తరువాయి) అధ్యక్షులు విష్ణుప్రీతమ్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు షర్మిల నివాళులు

వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయక్షేత్రంలో ఉన్న తన తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద పిసిసి ఛీఫ్ షర్మిల ఘనంగా నివాళులర్పించారు. శనివారం తన తండ్రి సమాధి వద్దకు భర్త బ్రదర్ అనిల్ కుమార్, వివేక కుమార్తె సునీతతో కలిసి విచ్చేశారు. బ్రదర్ అనిల్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నామినేషన్ల పత్రాలను వైఎస్ఆర్ సమాధిపై పెట్టారు. సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పిసిసి చీఫ్ షర్మిలా మాట్లాడుతూ కడప లోకసభ నామినేషన్ పత్రాలు తండ్రి సమాధి వద్ద ఉంచి ఆశీర్వాదం తీసుకొనేందుకు వచ్చినట్లు చెప్పారు.

'ఉక్కు'పై ఉభయ పార్టీలు..

(మొదటిపేజీ తరువాయి) ప్రధానమైన సున్నపురాయి కడపలో లభ్యమవుతుందని చెప్పారు. ఉక్కువ సాధన ఐక్య వేదిక కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ద్వారా కడప ఉక్కు పరిశ్రమను సాధించుకుంటామని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్ మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ కోసం అనేక పోరాటాలు ఉక్కుసాధన ఐక్యవేదిక నిర్వహించిందని తెలిపారు. అందులో సిపిఎం ప్రముఖ పాత్ర వహించిందని చెప్పారు. భవిష్యత్తు పోరాటాల్లో పాల్గొంటామన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్తార్ మాట్లాడుతూ పార్లమెంట్‌తో తాము మెజారిటీ సాధిస్తే ఉక్కు పరిశ్రమ, విభజన హామీలు, ప్రత్యేక హోదా ఇస్తామని పేర్కొన్నారు. బిఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి గురప్ప మాట్లాడుతూ పార్లమెంట్‌లో తమ పార్టీ ఎంపిలు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తారని తెలిపారు. బిసి నాయకులు అవ్వారు మల్లిఖార్జున మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ నాయకులకు చిత్తశుద్ధి లేదని చెప్పారు. సిపిఐ నాయకులు సావంత్ సుధాకర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేనినాదంతో సాగిన పోరాటం సాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు శివకుమార్, సునీల్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి ఉద్యమాలకైనా కలిసి శ్రీకారం చుడతామని తెలిపారు. సదస్సులో ఎంఆర్ఎఫ్ అధ్యక్షులు దస్తగిరి, ఎపిఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జాకీర్ హుస్సేన్, ఉక్కు సాధన ఐక్యవేదిక కోశాధికారి సి.ఎస్.అంజి, నాయకులు ఎం.పాపిరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, ఆప్ నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, లోక్‌సత్తా నాయకులు శ్రీకృష్ణ పాల్గొన్నారు.

నేడు మోడల్ పాఠశాలలో పరీక్ష

ప్రజాశక్తి-కాశినాయన

మండల కేంద్రమైన నరసాపురం ఎపి మోడల్ స్కూల్‌లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం పరీక్ష నిర్వహిస్తామని ఆ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. పరీక్ష మోడల్ పాఠశాలలోనే ఉంటుందని విద్యార్థులు హాల్ టికెట్‌తో తప్పనిసరిగా ఉదయం 9 గంటలలోగా పాఠశాల ఆవరణంలో చేరుకోవాలన్నారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు ఏమాత్రం భయం లేకుండా నిర్భయంగా ధైర్యంగా పరీక్ష రాయాలన్నారు. అర్హత సాధించిన పిల్లల పేర్లు జాబితా పాఠశాల ఆవరణంలో నోటీసు బోర్డులో ఉంచుతామని పేర్కొన్నారు.

మందకొడిగా నామినేషన్లు

కడప పార్లమెంట్‌కు 3, రాజంపేటకు 1 అసెంబ్లీ స్థానాలకు 14 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శనివారం మందకొడిగా నడిచింది. కడప, అన్నమయ్య జిల్లాల్లో కడప, రాజంపేట పార్లమెంట్ స్థానాలకు నాలుగు నామినేషన్లు దాఖలు చేశారు. కడప జిల్లాలో ప్రొద్దుటూరు, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానాలకు ఆరు, అన్నమయ్య జిల్లాలో 10 నామినేషన్లు దాఖలు చేశారు. రెండ్రోజులుగా సాగుతున్న నామినేషన్ల వ్యవహారం భిన్నమైన వాతావరణం కనిపించింది. కడప పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరుపున పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల నామినేషన్ దాఖలు చేశారు. జాతీయ చేనేత ఐక్యవేదిక పార్టీ తరుపున జక్కం వెంకటరమణ, ఇండిపెండెంట్ తరుపున దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, ఇండిపెండెంట్‌గా చిన్నపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ స్థానానికి చేనేత ఐక్యవేదిక పార్టీ తరుపున శ్రీమాదా రాజా నామినేషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలోని ప్రొద్దుటూరు అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్ పుత్తా లక్ష్మీరెడ్డి, జైభీంరావ్ భారత్ పార్టీ తరుపున పసగాని కరుణాకర్, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్లుగా కుందవరం రమేష్, పిఆర్, ప్రమోద్‌కుమార్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి అసెంబ్లీ స్థానానికి అన్నా వైఎస్ఆర్ పార్టీ తరుపున రేవన మనోహర్, రాజంపేట అసెంబ్లీ స్థానానికి సిపిఐ తరుపున బొక్కే విశ్వనాథ్ నాయక్, ఇండిపెండెంట్లుగా షేక్ సల్మాన్, కోనేటి హరి వెంకట రమణ, పీలేరు అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్లుగా పల్లవోలి రామకృష్ణారెడ్డి, వై.మహేష్‌రెడ్డి, కె.బ్రహ్మయ్యాచారి, కె.చిన్నరెడ్డెప్పరెడ్డి, మదనపల్లి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరుపున మల్లేల సురేంద్ర, ఇండిపెండెంట్‌గా మణి శంకర్ నామినేషన్ దాఖలు చేశారు.

వైఎస్ షర్మిల ఆస్తులు రూ.123 కోట్లు

షర్మిల చేతిలో రూ.22,09,618, స్పౌస్ చేతిలో రూ.62,484 చేతిలో నగదు ఉన్నట్లు పేర్కొనడమైంది. బ్యాంకు డిపాజిట్లు, ఎఫ్‌డిఆర్, సేవింగ్స్, జువెలరీ వంటి ఆస్తుల మొత్తం వివరాలను పరిశీలిస్తే రూ.123,26,65,167 కోట్లుగా అఫిడవిట్‌లో చూపించారు. స్పౌస్ చేతిలో రూ.45,19,72,529 కోట్లుగా పేర్కొనడమైంది. కడప, పులివెందుల, ఇడుపులపాయ ప్రాంతాల్లో 39.41 ఎకరాలు ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.1,53,69,900 కోట్లుగా చూపించారు. పులివెందుల, ఇడుపులపాయలోని 8,175, 49,1, 50.1 సర్వే నెంబర్లలో 3,34,758 స్వేర్‌ఫీట్ల వ్యవసాయేతర భూములు ఉన్నట్లు చూపించారు.మార్కెట్ అంచనాల మేరకు రూ.5.55,43,860 కోట్లు ఉన్నట్లు పేర్కొనడమైంది. కడప, పులివెందుల, ఇడుపులపాయ ప్రాంతాల్లోని 540, 541 సర్వేనెంబర్లతోపాటు హౌస్ నెంబర్ 3-3-197 కింద 9,823.54 స్వేర్‌ఫీట్ యార్డ్, బిల్డింగ్ ప్రాంత 16,938,00 స్కేర్‌ఫీట్ మార్కెట్ ధరల ప్రకారం రూ.1.02, 31, 920 కోట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుత మార్కెట్ ప్రకారం రూ.2.20,44,415 పేర్కొన్నారు. ఆమె (స్పౌస్) భర్త ఆస్తుల కింద రూ.87,67,167 కోట్లుగా చూపించారు. మొత్తం రెసిడెన్షియల్ ఆస్తుల విలువ వివరాలు రూ.9,29,58,180 ఉన్నట్లు చూపించారు. షర్మిలతోపాటు కుటుంబ సభ్యులైన జగన్, భారతీరెడ్డిలతో కలిసి మొత్తం రూ.82,77,71,682 రుణాలు ఉన్నట్లు చూపించారు. ఆమెతోపాటు మిగిలిన కుటుంబసభ్యులు వైఎస్ విజయమ్మ, ఇతరులతో కూడిన రుణాలు రూ.35,81,19,200 ఉన్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని కడప, గుంటూరు, తెలంగాణలో 8 కేసులు నమోదయ్యాయి.

కేక్ కట్ చేస్తున్న అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి

రాష్ట్రానికి చంద్రబాబు అవసరం ఎంతో ఉంది

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడు చంద్రబాబు అని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్ బాబు, సీనియర్ నాయకులు అలం ఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి అన్నారు. శనివారం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా నగరంలోని లక్ష్మిరెడ్డి కార్యాలయంలో కేక్ కట్ చేసి బాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. తెలుగు పార్టీ నేతలు కేక్ కట్ చేసి తమ అధినాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్ట్రం 20 సంవత్సరాలపాటు వెనక్కి నెట్టివేయబడిందన్నారు. ఇటువంటి తరుణంలో రాష్ట్రానికి చంద్రబాబు ఆవశ్యకత ఉందని గుర్తిస్తూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, జయరామిరెడ్డి, నాసర్ అలీ, పాలకొండ మాజీ చైర్మన్ ఓబులరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ కార్పొరేటర్ జాకీర్, మహిళ నాయకురాలు విజయలక్ష్మి, మీనాక్షి, స్వర్ణలత, రామలక్ష్మమ్మ, నిర్మల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులకు సన్మానం

కడప అర్బన్ : నగరంలో ఆర్.కె. స్ట్రీట్, శ్రీరాములు బజార్‌లో వనిత మ్యాచింగ్ సెంటర్ మధు ఆధ్వర్యంలో రామాలయంలో తెలుగుదేశం పార్టీ కడప అభ్యర్థి మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిని జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నం శెట్టి మురళీకృష్ణ, నగర అధ్యక్షులు శ్రీరాములు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్‌కెఎం వీధి, బికెఎం వీధుల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. **టిడిపిలో చేరికలు..** నగరంలోని చిన్న చౌక్ రెడ్డి కాలనీ వద్ద వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు కొనసాగాయి. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి, కడప పార్లమెంటు అభ్యర్థి భూపేష్ రెడ్డి, కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి. ఆకెటి అమర్నాథ్ ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, శివకొండ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి,సుబ్బారెడ్డి, జిలానీ బాషా, అర్జున్, రాంప్రసాద్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై డిఇఒ ఆగ్రహం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్మెంట్ మార్కులు నమోదు చేయని ఉపాధ్యాయులపై డిఇఒ అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నగరపాలక కార్యాలయ సమావేశం మందిరంలో కడప మండల విద్యాశాఖ అధికారులు పాలెం నారాయణ, ఇర్షాద్ అహ్మద్ ఆధ్వర్యంలో కడప మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు చేయాల్సిన పనులపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ నుంచి వచ్చిన ఆదేశాలను ప్రతి పాఠశాల, ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎ, ఎస్ఎ మార్కులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టూడెంట్ ట్రాన్స్‌ఫర్స్, యుడిఐసి ఎర్రర్స్, సోషల్ ఆడిట్, ప్రతి పాఠశాల తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక పాఠశాలల సూపర్‌వైజర్ ఫరూక్ అహ్మద్, కడప మండల కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పస్తం అంజి

కడప సిటీ : బిసి సంక్షేమ సంఘం కడప ఆధ్వర్యంలో కడప పాత రిమ్స్ బిసి భవన్‌లో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పస్తం అంజిని వివిధ కుల సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ పస్తం అంజి పార్టీకి చేసిన సేవలను గుర్తించి వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ అధ్యక్షులు గోవింద నాగరాజు, క్రిస్టియన్ మైనార్టీ నగర అధ్యక్షులు విజయ్‌కిషోర్, సంస్కృతి విభాగం నగర అధ్యక్షులు సాయిబాబా, గౌరవ అధ్యక్షులు గురుస్వామి, ఉపాధ్యక్షులు కల్యా సుధాకర్, మునిరత్నం గౌడ్, నరసింహులు పాల్గొన్నారు.

అంజిని సన్మానిస్తున్న బిసి సంఘం నాయకులు

హజ్ యాత్రికులపై అధిక భారం : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

హజ్ యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వం ఈమిగ్రేషన్ పేరుతో రూ.68 వేలు అధిక భారం మోపడం దారుణమని టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు జిలాన్ బాషా అన్నారు. శనివారం నగరంలోని చిలకల బావి వద్ద తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిలానీ బాషా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే హజ్ యాత్రికుల పై అధిక భారం మోపడంతో హాజీలు ఇతర రాష్ట్రాల నుంచి వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే హాజీల వద్ద వైసిపి ప్రభుత్వం ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఈమిగ్రేషన్ పేరుతో డబ్బులు వాసులు చేయడం దారుణమన్నారు. హజ్ యాత్రికులు ఇతర రాష్ట్రాల నుంచి పోవడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. వెంటనే సిఎం జగన్మోహన్ రెడ్డి, మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాషా స్పందించి హాజీలపై మోపిన అధిక భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి మైనార్టీ నగర అధ్యక్షుడు ఖాజా పీర్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్దాని, నగర మైనార్టీ సెక్రటరీ సాదిక్ పాల్గొన్నారు.

వంద కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి -గోపవరం

బద్వేల్ రూరల్ వెంకట్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ జడ్‌పిటిసి బీరం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వంద కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారందరికీ కడప ఎంపీ వై.ఎస్. అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రెడ్డి, చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఏడు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించాలి

ప్రజాశక్తి - కడప

రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలకు, పాఠశాలలకు ప్రకటించిన విధంగా యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం ఉమ్మడి కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్‌శశికాంత్ రెడ్డి, డాక్టర్ నీలయ్య కోరారు. శనివారం వారు యోగి వేమన యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జెసిటిఎ అధ్యాపక సంఘం విజ్ఞప్తి మేరకు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు సైన్స్ విద్యార్థులకు ఎక్స్‌టర్నల్ (ప్రాక్టికల్) నిర్వహించేందుకు నోటిఫికేషన్ ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలియజేశారు. వేసవి సెలవులను ప్రకటించడానికి చేసిన విజ్ఞప్తికిగాను యూనివర్సిటీ ఉప కులపతి సానుకూలంగా స్పందించారని అన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

ప్రజాశక్తి-చెన్నూరు

స్థానిక బూత్ నెంబర్ 66,67 లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు కార్యక్రమం శనివారం నిర్వహించారు. రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు జి.మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్ నాయకత్వంలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతం చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్వర్, రఫిక్, అనీఫ్ గౌస్, అబ్దుల్లా, ఇబ్రహీం, యూనస్, సందాని, మునీర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఐ రామకృష్ణారెడ్డి

రూ.2 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో రెండు లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన కలకడలో సిఐ శ్రీనివాసులు ఆదేశానుసారం తనిఖీలు నిర్వహిస్తుండగా తిరుపతి పట్టణం జీవకోనకు చెందిన మలిశెట్టి భూపతి ఎటువంటి రశీదులు లేకుండా రెండు లక్షల రూపాయలను తీసుకుని వెళుతుండగా గుర్తించి నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-చిన్నమండెం

చిన్నమండె సమీపంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డు పక్కన ఉన్నటువంటి ఈర్లసూరి అనే వ్యక్తికి చెందిన గడ్డివామికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సుమారు ఇరవై వేలు విలువచేసే గడ్డి మొత్తం బూడిద పాలు అయిందని వాపోయారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులలో గడ్డిలేక పశువులు అలమటి స్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

ముగ్గురు టిడిపి నాయకులపై కేసు నమోదు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లె నామినేషన్ కేంద్రం వద్ద శుక్రవారం చోటు చేసుకున్న ఘటనలో విధుల్లో ఉన్న పోలీసులపై రాళ్లు రువ్విన గాయపరిచిన ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించారని ముగ్గురు టిడిపి నాయకుల పై పోలీసులు కేసు నమోదు చేశారు. తంబళ్లపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి తంబళ్లపల్లె రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చారు. నామినేషన్ వేసేందుకు జయచంద్ర రెడ్డి పోలీసులు ఏర్పాటు చేసిన భారీ గేట్లను దాటుకొని ముందుకు వచ్చారు. ఆయన వెంట వచ్చిన టిడిపి శ్రేణులు కూడా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించుగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు టిడిపి శ్రేణులు మధ్య తోపులాట జరగా ఈ సమయంలో అక్కడే ఉన్న గుర్తుతెలియని వ్యక్తులు పోలీసులపై రాళ్ల రువ్వారు. ఈ ఘటనలో ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్ నుదుటికీ గాయమైంది. పోలీసులు టిడిపి శ్రేణులుపై లాఠీఛార్జి చేయడంతో కొంతసేపు పరిస్థితి అదుపుతప్పింది. ఈ ఘటనకు సంబంధించి మొలకలచెరువు ఎస్ఐ తిపేస్వామి, తంబళ్లపల్లె ఎస్ఐ శివకుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్ పరిశీలించిన పోలీసులు రాళ్లు రువ్విన విధులకు ఆటంకం కలిగించారని ముగ్గురు టిడిపి నాయకులను గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పెద్దమండెం మండలం దిగువ పల్లెకు చెందిన ప్రతాప్ నాయుడు, బి.కొత్తకోట మండలం రెడ్డివారిపల్లెకు చెందిన ఆనంద్ పై కేసు నమోదు చేయగా మరొకరి ఆచూకీలభ్యం కాలేదని అన్నారు. గుర్తించిన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు. వీడియో ఫుటేజి క్షుణ్ణంగా పరిశీలించిన ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

పందుల స్వైరవిహారం

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రం కలకడకు సమీపంలో ఉన్న అంకాలమ్మ చెరువు దుర్గంధ భరితమైన చెత్తాచెదారంలో ఉండడంతో పందులకు నిలయంగా మారుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. పట్టణంలో వెలసిన చికెన్, మటన్ కేంద్రాలలో విడుదలవుతున్న వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారాలను అంకాలమ్మ చెరువులు వేస్తూ ఉండటంతో పందులకు ఆవాసంగా మారుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ముస్లిము కుటుంబాలు నివాసమున్న ప్రాంతాల్లో ఎక్కువుగా పందులు సంచరిస్తుండటంతోఅసహానికి గురవుతున్నట్లు తెలిపారు. పందులు ఏకంగా ఇళ్లలోకే వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పందులు స్వైర విహారం చేస్తున్నా పంచాయతీ సిబ్బందికానీ, స్థానిక సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. జనసంచారంలో పందులు తిరుగు తుండ

జనసంచారంలో విహరిస్తున్న పందుల సమూహం

టంతో వివిధ రకాలైన జబ్బుల బారిన పడే ప్రమాద ముందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్య సేవలపై జిల్లా అధికార బృందం తనిఖీ

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న అధికార బృందం సభ్యులు

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని ఎర్రకోటపల్లి పిహెచ్‌సి పరిధిలోని పాపిరెడ్డిగారిపల్లిలో ఆరోగ్య సేవలపై జిల్లా బృందం తనిఖీ నిర్వహించినట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుంచి డిపిఎంఒ డాక్టర్ రియాజ్‌బేగ్ ఆధ్వర్యంలో జిల్లా డిఎన్ఎంఒ డాక్టర్ విష్ణు, గణాంక అధికారి ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన డిపిఒ మునీశ్వర్, డిపిహెచ్ఎన్ఒ ఇన్‌ఛార్జి బలరామరాజు,హెల్త్ ఎడ్యుకేటర్ కూడిన బృందం ప్రజలకు అందుచున్న ఆరోగ్య సేవలపై చెక్లిస్ట్ ప్రకారం తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా పునరుత్పత్తి శిశు ఆరోగ్యం పోర్టల్ లో నమోదు చేసిన లబ్ధిదారులకు అందించారా, వారి రికార్డు లో నమోదు చేసిన సేవలు పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణులకు బృందం సభ్యుల సమ క్షంలో రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పుపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో కిశోర బాలికలకు హెచ్‌బి పరీక్షలు నిర్వహించి ఫలితాలు నమోదు చేశారు. రక్తహీనత ఎక్కువగా ఉంటే కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎంఐఎస్ఎస్ పోర్టల్‌లో టీకాల సమాచారం, మాతాశిశు సేవలను ఎఎన్ఎంల రికార్డులతో పోల్చి చూసారు. డిపిఒ మునీశ్వర్, ఆర్‌సిహెచ్.పోర్టల్‌లో సేవలను సిహెచ్‌ఒ రికార్డులతో సరిచూసి సూచనలు చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ గర్భిణులు రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు తీసుక్కోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. మునగాకు తాలింపు, గోగాకుపప్పు, బెల్లంతో చేసిన పిండి వంటలు, కోడిగుడ్లు, చెక్కీలు,రాగిపిండి తో చేసిన వంటలు వంటివి తినడం వల్ల హెచ్.బి.పెరుగుతుంది అన్నారు.ఆరోగ్య విస్తరణ అధికారి జయరామయ్య తనిఖీ డాటాను సమకూర్చి జిల్లా బృందానికి సహకరించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి పి.జవహర్‌బాబు, ఆరోగ్య పర్యవేక్షకులు కె. సుబ్బ రతమ్మ, వెంకటేశ్వర్‌రావు, బండి రెడ్డెమ్మ, ఎఎన్ఎంలు వాణి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

- విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేకంగా 'సాక్ష్యం' యాప్
- తహాశీల్దార్ వెంకటనారాయణ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని పుల్లంపేట తహాశీల్దార్ కార్యాలయం నుంచి తహాశీల్దార్ వెంకటనారాయణ, ఎంపిడిఒ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహాశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు కుల, మత, రాజకీయాలకు ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కుని వినియోగించుకొని ఓటింగ్ శాతం పెంచాలని తెలిపారు. ఓటు హక్కు వినియోగం, విలువలపై అవగాహన పెంపొందించుకోవానలి కోరారు. భారత రాజ్యాంగం ప్రజలకు విలువైన ఆయుధాన్ని ఇచ్చిందని అదే ఓటు హక్కు అని అన్నారు. ప్రతి 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. వివిధ స్థాయిలలో జరిగే ఎన్నికల్లో నిస్పాక్షపాతంగా, నిజాయితీగా, ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఓటరు చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని సూచించారు. 85 సంవత్సరాలు పైబడి మంచం బాట పట్టిన ఓటరుకు, విభిన్నప్రతిభావంతులకు కల్పించిన హోమ్ ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం భారత ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. ఓటింగ్ వేయడానికి వచ్చిన వారికి పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించామని, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ఎటువంటి ఒత్తిడలకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక సౌకర్యాలు, సదుపాయాల కల్పనకు సాక్ష్యం యాప్ ద్వారా ఎన్నికల్లో పాల్గొనే విభిన్న ప్రతిభావంతులకు ఎన్నికల కమిషన్ పలు ప్రత్యేక సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నవీన్‌కుమార్, ఎంఇఒ నాగతిరుమలరావు, విఆర్ఒ సోమశేఖర్‌రెడ్డి, శీను, అంగన్వాడీ సూపర్వైజర్లు నిర్మల ,జయలక్ష్మి, మణెమ్మ, సిబ్బంది శ్రీలక్ష్మి, వనజకుమారి, వెలుగు సిబ్బంది , రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **గాలివీడు:** రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి చైతన్యవంతులు కావాలని డిటి తిమ్మారెడ్డి పేర్కొన్నారు. తహాశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి బహు మతులు అందించారు. **పెద్దమండ్యం :** ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పెద్దమండ్యం మండలం విద్యశాఖ అధికారులు మనోహర్, రామకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో పర్యటించి మోడల్ స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో రెవెన్యూ సిబ్బంది, ఎంఇఒలు మనోహర్, రామ కృష్ణ , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలారాణి అన్నారు. అంగన్వాడీ వర్కర్లు , విద్యార్థులు అధికారులతో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహాశీల్దార్, ఎంపిడిఒ, ఎంఇఒ, ఎపిఎంలు పాల్గొన్నారు

పుల్లంపేట : ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మమతాలక్ష్మి

సమతుల్య ఆహారంతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి-కలికిరి

సమతుల్య ఆహారం తీసుకోవడంతోనే వ్యాధికి దూరమవుతాయని వైద్యులు మమత తెలిపారు. స్థానిక ఎస్‌డబ్ల్యూఆర్ ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో కేన్సర్ గురించి, స్త్రీలలో వచ్చే సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీలేరు పట్టణంలో గుప్త హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ గైనకాలజిస్ట్ డా.మమతలక్ష్మి విచ్చేసి స్త్రీలకు సంక్రమించే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి వివరించారు. ప్రస్తుతం యువతులు డైట్ అని స్లిమ్‌గా ఉండటం కోసం ఆహారాన్ని సరైన మోతాదులో తీసుకోకపోవడం వల్ల వారికి వచ్చే ఋతుక్రమంలో అనేక సమస్యలకు గురి అవుతున్నారని, స్త్రీలే ఎక్కువగా కేన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే సమతుల్య ఆహారం , శరీర వ్యాయమం తప్పనిసరని అన్నారు. ఎక్కవగా మానసిక ఒత్తిడిలకు గురికాకూడదని తెలిపారు. కేన్సర్ రాకుండా ముందస్తు నివారణకు బూస్టర్ డోస్ లాంటివి ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని సూచించారు. కొంతమంది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారాలను సూచించారు. కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపల్ డాక్టర్ గులాబ్‌జాన్, రేఖ, స్వర్ణలత, లిఖిత, జి.మాధవి, హాజీరా, శైలజ, కీర్తి, అనూష పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న రెడ్డెమ్మ కుటుంబ సభ్యులు

మల్లయ్య కొండపై ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో బిసిసిఐ చైర్మన్, రెడ్డమ్మ కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి ఈశ్వరప్ప స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పూజలు, అభిషేకాలు చేసి స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనం తరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్ని కల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా ద్వారకనాథ్‌రెడ్డిలలను గెలిపించాలని కోరారు. సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి ఉన్నారు.

సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

ప్రజాశక్తి-పుల్లంపేట

నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగి స్తామని టిడిపి యువకునాయకుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి పేట గ్రామంలో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను నరసాపురం శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాయి వికాస్ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాపర్ల చంద్రశేఖర్ నాయుడు, నరసాపురం సుబ్బన్న, సుదర్శన్, ప్రేమ్ కుమార్, రొంపిచర్ల సుబ్బ నరసయ్య, లక్ష్మీనరసయ్య, పైడికొండల నరసింహులు, లక్ష్మీనారాయణ, నంద్యాల అనిల్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న సాయివికాస్‌రెడ్డి

గోసాలదేవికి బి.ఫారం అందిస్తున్న షర్మిల

కాంగ్రెస్ అభ్యర్థి గోసాలదేవికి బి.ఫారం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వేకోడూరు ఎస్‌సి నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోసాలదేవి ఇదివరకే నామినేషన్ దాఖలు చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల గోసాలదేవికి బి.ఫారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్.శాంతయ్య పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం భార్య ప్రచారం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కురబలకోట మండలం, ముదివేడులో మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, మహిళలు, వైసిపి కార్యకర్తలతో గడపకు తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రానున్న ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డిమిథున్ రెడ్డిని, తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా ద్వారకనాథ్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. వైసిపితో అభివృద్ధి సాధ్యమన్నారు.

అభివృద్ధి కోసం ఆదరించండి : టిడిపి

కిషోర్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

ప్రజాశక్తి-కలకడ

ముస్లిముల అభ్యున్నతి టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుతోనే సాధ్యమని పీలేరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కలకడలో ఉన్న మహబూబ్ నగర్‌విధి, యానాదులకాలనీ, చెరువుబండవీధి తదితర ప్రాంతాలలో పర్యటించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అగ్నిగుండంగా, అప్పుల ఊబిలో కూరుకు పోయే టట్లు చేసిన జగన్ మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎక్కడ ఓడిపోతామనే భయంతో ప్రజలను మభ్యపెడుతూ, వారిలో సానుభూతి పొందడానికి రకరకాల నక్కజితులు వేస్తున్న వైసిపిని ఇంటికి పంపడానికి ప్రజలంతా ఏకమయ్యారని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌నాయుడు , మద్దిపట్ల సూర్య ప్రకాష్ నాయుడు, మల్లారపు రవిప్రకాష్ నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, మల్లికార్జున నాయుడు, మద్దిపట్ల వెంకటరమణ నాయుడు, కాంతా రావు, బివి.స్వామి, జిలానిబాషా , ఇమ్రాన్ ,ఇర్ఫాన్ అహ్మద్ ,జిరాక్స్‌అలీ, ఇనయ్ తుల్లా, కాజా హుస్సేన్, జాఫర్ హుస్సేన్ , ఇర్షాద్ అలీ, నౌషద్ ,షబ్బీర్ అహ్మద్ ఫజిలే ఇలాహి ,సయ్యద్ కరీముల్లా, మస్తాన్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి ప్రలోభాలకు తలవంచొద్దు

రామాపురం : వైసిపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న ప్రలోభాలకు టిడిపి నాయకులు, కార్యకర్తల ఎవ్వరూ తలవంచొద్దని అండగా తామున్నామని మండల సీనియర్ టిడిపి నాయకుడు ఎస్.అంజనారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కర్ణపు వాండ్లపల్లెలో శనివారం కర్ణపు రామ్మోహన్‌రెడ్డి స్వగృహంలో టిడిపి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు డబ్బు, అంగబలంతో టిడిపి కార్యకర్తలను లొంగదీసుకునేందుకు ప్రలోభాలకు, భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేదింపులకు గురిచేశారని అన్నారు. త్వరలో వైసిపి నాయకులు సద్దుకునే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఏ మండలంలో చూసిన భూముల ఆక్రమణ, ఇసుక మాఫియా, కల్తీ మద్యం, టిడిపి కార్యకర్తలపై దాడులు చేశారని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. రాంప్రసాద్‌రెడ్డి గెలుపునకు కృషి చేద్దామని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయ కులు కర్ణపు రామ్మోహన్‌రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్య క్షుడు రాజగోపాల్‌రెడ్డి. శ్రీనివాసులు. సిలే కాంపల్లి శివారెడ్డి, నాని, పట్టాభిరెడ్డి. డాక్టర్ శీను, మేరా రమణయ్య యాదవ్, కోవూరు విజయభాస్కర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం :'మండిపల్లి'

లక్కిరెడ్డిపల్లి : రాయచోటి నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి చేస్తానని, అభివృద్ధి సంక్షేమమే తన ధ్యేయమని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కస్తూరాజుగారిపల్లిలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లిన గత ప్రభుత్వంలో పక్కా ఇల్లు మంజూరు చేయలేదని, పింఛన్లను ఇవ్వలేదని, భూములు లాక్కున్నారని అన్నారు. టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. మండలంలోని సాకలగుట్టపల్లి, కస్తూరా రాజుగారిపల్లి కస్పా, గుర్రప్పగారి పల్లెలో ప్రచారంలో భాగంగా కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. కస్తూరి రాజు గారిపల్లె నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు.కార్యక్రమంలో మండల నాయకులు, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాంప్రసాద్‌రెడ్డికి పూలమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

అభివృద్ధి, సంక్షేమపాలన జగన్‌తోనే సాధ్యం : వైసిపి

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నిస్సార్‌అహ్మద్

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

అభివృద్ధి, సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహ న్‌రెడ్డితోనే సాధ్యమని మదనపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం రెడ్డివారిపల్లి గ్రామం సర్పంచ్ ఎన్.రెడ్డమ్మ నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డివారిపల్లె పంచాయతీ దివిటివారిపల్లె, బురుజు మాదిగ పల్లె, యర్రాతివారిపల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి వారి జీవితాలలో వెలుగును నింపిందని అన్నారు. జగనన్న పరిపాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని, పేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాలను మహిళల పేరుతో ఇచ్చిందన్నారు. ప్రతి అక్కా, చెల్లెమ్మలకు అనేక రకాలుగా చేయూతనందిస్తూ వారిని ఆదుకున్నారని గుర్తు చేశారు. విద్యా, వైద్య, ఆరోగ్య రంగాలలో సరికొత్త ఒరవడిని సృష్టించారని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతున్నదని పేర్కొన్నారు. దివిటివారిపల్లెకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరగా, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివిటివారి పల్లెకు క్రమం తప్పకుండా బస్సు నడిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి పి.వి. మిథున్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో మరోమారు అధికారంలోకి రావడానికి, జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు జగనన్న పరిపాలనకై ఎదురు చూస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ రెండవసారి అధికారంలోకి రాగానే మరింత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని తెలిపారు. టిడిపి మాయ మాటలతో మోసగించడానికి మీ ముందుకు వస్తుందని, వారికి ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, వైసిపి మండ లాధ్యక్షులు సదాశివరెడ్డి, సింగిల్ విండో చైర్మన్‌రెడ్డి శేఖర్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి సుజాత, సర్పంచ్‌లు ఎన్.రెడ్డమ్మ, నరేం ద్రరెడ్డి, చంద్రాయుడు, ఎంపిటిసి, విజయలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, రాజంపేట పార్ల మెంటరీ ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, నాయ కులు రఘు నాథ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నవీన్, శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

అభివృద్ధి పనులే మా అజెండా

కలకడ : ప్రజలకు చేసిన అభివృద్ధి పనులే మా ఎజెండాగా గెలుస్తామని ఎమ్మెల్యే సోదరుడు చింతల శివానందరెడ్డి పేర్కొన్నారు.గడప గడపకు ప్రచారంలో భాగంగా బాలయ్య గారిపల్లి పంచాయతీలోని యర్ర య్యగారిపల్లి, పెండ్లిమర్రి వారిపల్లి, నల్లగుట్టపల్లి, తోటిపల్లి, ఎరుకల కాలనీ, జరిగడ్డ ,దిగువ పాలెం,మొరం వడ్డేపల్లి, దాసిరెడ్డిగారిపల్లె, తూర్పు వడ్డీపల్లి,ఇర్రివాండ్లపల్లి, నాయున వారిపల్లి, ఆరమడకలపల్లి దళితవాడ, ఆరమడకలపల్లి, బాకిమాను వడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వాలంటరీ వ్యవస్థ కొనసాగాలన్నా, సామాజిక వర్గాలకు న్యాయం జరగాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చింత రామచంద్రారెడ్డిని, ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవిరవికుమార్, పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు ఆర్ వెంకట రమణ, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి , కలకడ టౌన్ కన్వీనర్ కరిముల్లా, వైసిపి షౌవత్ అలీఖాన్, ప్రకాష్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సుల్తానీ, వెంకటేశ్వర, మాజీ సర్పంచ్ జిలాని, ఎపిఎంఎస్ స్కూల్ చైర్మన్ మస్తాన్ బాషా, ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో విజయభాస్కర్‌రెడ్డి

వైసిపి గెలుపే లక్ష్యం :ఎంపిపి

ప్రజాశక్తి-నందలూరు

రాజంపేట అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి గెలుపే తమ లక్ష్యమని ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అరవపల్లి, తోట పాలెం, గాంధీనగర్ , నారాయణ, రాజుపేట ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను దాదాపుగా అన్నింటిని అమలు చేశారని అన్నారు. అమ్మఒడి పథకంతో పేదలు తమ పిల్లల్ని చక్కగా చదివించుకుంటున్నారని అన్నారు. వృద్ధులకు ఒకటో తేదీన వాలంటీర్ల ద్వారా పింఛన్లను ఇచ్చారని, ఇలాంటి మంచి పనులు చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని మరొకసారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో గుణయాదవ్, సోమిశెట్టి ప్రభాకర్, ఓర్సు శ్రీనివాసులు, మటన్‌రమణ, అనిల్, కామాక్షయ్య పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో 'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని నల్లగుట్ట పల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సందీప్‌రెడ్డిలు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాల ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా అందించారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. వైసిపికి ప్రజల నుంచి వస్తున్న ఆదం ణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి ఇలాగే సంక్షేమ పథకాలు అందాలంటే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు ఆలోచించి శ్రీకాంత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, రామాపురం మండల వైసిపి కన్వీనర్ జనార్ధన్‌రెడి, జడ్‌పిటిసి రమణ, స్థానిక సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, మునీర్‌బాషా, వెంకట్రాంరెడ్డి, రామాంజనేయులు, ప్రముఖ కాంట్రాక్టర్ మహేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, ఇంతియాజ్, ఆదిరెడ్డి, రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్లను అభ్యర్థిస్తున్న 'గడికోట' కుటుంబ సభ్యులు

బండలాగుతున్న ఎద్దు

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన బండ లాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీలను వైసిపి నాయకులు, ఎంపిటిసి బాల నరసింహారెడ్డి, ఇన్‌ఛార్జి సర్పంచ్ ఓబులేసు ప్రారంభించారు. 15 జతల ఎద్దులు పాల్గొన్నాయి. మొదటగా వచ్చిన ఎద్దులకు రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, 3వ బహుమతి రూ.20వేలు అందజేయనున్నారు. అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాఘవరెడ్డి, రమణ, స్థానికులు పాల్గొన్నారు.

పులివెందుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఆ మేరకు శనివారం పిసిసి చీఫ్ షర్మిల ధృవ కుమార్‌రెడ్డి పేరును ప్రకటించి బి ఫారం అందజేశారు. వేంపల్లెకు చెందిన ఆయన ప్రస్తుతం ఎన్‌యుఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారు. గతంలో కూడా ఎబిసిసి సభ్యుడిగా, పిసిసి డెలిగేట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ధృవ కుమార్‌రెడ్డి పని చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యలు, డిఎస్‌సి విడుదల, ప్రభుత్వ తీరుపై నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు చేశారు. పార్టీ కోసం పని చేయడంతో పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు విష్ణు ప్రీతంరెడ్డి సహకారంతో పులివెందుల అసెంబ్లీ సీటు ఆయనకు దక్కింది. పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు పులివెందుల అసెంబ్లీ సీటు కేటాయించడం హర్షణీయమని పేర్కొన్నారు.

అలవలపాడులో టిడిపి ఇంటింటి ప్రచారం

వేంపల్లె : మండలంలోని అలవలపాడులో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం చేసి, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం మండలంలోని అలవలపాడులో మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, రవితేజారెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేగా బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపిగా భూపేష్ రెడ్డిని గెలిపించేందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని చెప్పారు. టిడిపి నేతలు గోపాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, రెడ్డి కిషోర్, ఆర్ వి రమేష్, పూల అల్లాబకష్, తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, జబిబుల్లా, మహబూబ్ షరీఫ్, గొటూరు నాగభూషణం మల్లికార్జున, వేమ కుమార్, పీరా సాహెబ్, ఫయాజ్, మడక శ్రీనివాసులు, శేషారెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో కొండెక్కిన చికెన్ ధరలు

కిలో రూ.300.. కొనలేమంటున్న మాంసం ప్రియులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలో చికెన్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నియోజకవర్గంలో ఎక్కడలేని ధరలు సింహాద్రిపురంలో ఉన్నాయని, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఇటీవల ఉగాది, శ్రీరామనవమి పండుగ పర్వ సందర్భంగా వ్యాపారులు చికెన్ ధరలు అమాంతం పెంచి వినియోగదారులను నిట్టనిలువునా ముంచుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింహాద్రిపురంలో చికెన్ ధర కిలో రూ.300గా పెట్టారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ.230 నుంచి రూ.240కే వ్యాపారులు విక్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత తక్కువగా ఉండాల్సిన ధరలు వ్యాపారులు సిండికేట్‌గా మారి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వ్యాపారులు లోపాయకారి ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఆదివారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలో దాదాపు 2000 కిలోల చికెట్ అమ్ముతారు. మిగిలిన రోజుల్లో కూడా మాంసం అమ్మకాలు బాగానే ఉంటాయి. ఈ లెక్క ప్రకారం ప్రతి ఆదివారం ఒక్కరోజే చికెన్ ఒక్క కిలోపై రూ.60 నుంచి రూ.70 అధికంగా వసూలు చేస్తూ.. వినియోగదారుల నుంచి దాదాపు రూ.1.20 నుంచి రూ.1.40 లక్షలు అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ధరలు నియంత్రించాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. చికెన్ ధరలు పెంచిన విషయమై పంచాయతీ ఇఒ హరికిషోర్‌ను అడగ్గా చికెన్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్‌లో ఉన్న ధరల ఆధారంగా చికెన్ విక్రయించేలా చూస్తామన్నారు. కిలో చికెన్ రూ.300 విక్రయిస్తున్నట్లు ఇటీవలే తమ దృష్టికి వచ్చిందని, తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఇఒ వివరించారు.

బిజెపికి ఓటు వేస్తే బూడిదలో వేసినట్లే

ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ముద్రా అమర్‌నాథరెడ్డి, సర్పంచ్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బిజెపికి ఓటు వేస్తే బూడిదలో వేసినట్లేనని వైసిపి ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పి.బొమ్మేపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసుబ్బారెడ్డి వర్గానికి చెందిన రామకృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గతం వదిలి వైసిపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమస్యలుంటే వాటిని పరిష్కరించుకుందామని అన్నారు. కరెంటు స్తంభం ఏర్పాటు చేయాలని మహేశ్వరరెడ్డి అనే రైతు అడిగిన వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సర్పంచ్‌కు సూచించారు. ప్రతి ఇంటికి జగన్ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఇల్లు లేని వారిని గుర్తించి వచ్చే మన ప్రభుత్వంలో ప్రతి లబ్ధి దారుడికి ఇంటి పట్టా ఇప్పిస్తానన్నారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తేనే పథకాలు ఇంటి వద్దకు వస్తాయని తెలిపారు. మోసపోకుండా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించాలని సుధీర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మల్లిరెడ్డి హనుమంతరెడ్డి, సర్పంచ్ జి.రామనాథరెడ్డి, ముద్రా అమర్ నాథరెడ్డి, జి.ప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చౌడప్ప, శ్రీనివాసులు, గురివిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జాని, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు, నాగేశ్వర్‌రెడ్డి, రమణ, అంకాలయ్య, గాజుల రామచౌడయ్య, లింగారెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

ప్రచారంలో యువరాజ్ రెడ్డి

వేంపల్లె : పేద ప్రజల సంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రెండవ సారి ముఖ్య మంత్రి కావాలని వైసిపి నేతలు సతీష్‌కుమార్ రెడ్డి, వైఎస్ యువరాజ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని వీరన్నగట్టుపల్లె, ఇడుపుల పాయ గ్రామాల్లో సతీష్‌రెడ్డి, వైఎస్ యువరాజ్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మీ గాయత్రి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్‌వలి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి, దర్బార్, శంకరయ్య, గోపీ, శ్రావణ్‌కుమార్, పుల్లయ్య, చాన్‌బాషా, బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప, రాజ్‌కుమార్, భారతి, చాను, జిలాన్, మునీర్, రవిశంకర్ గౌడ్, షేక్షావలి, మటన్ బాబా, యూసుఫ్, ముత్యాల ఆంజనేయులు, కాశీపాకం దేవస్థానం డైరెక్టర్ కొండయ్య, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి నిసార్, హబీబ్, కటిక చంద్రశేఖర్, మణి గోపాల్‌రెడ్డి, కృష్ణయ్య, అన్నయ్య, కొండయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

ఖాజీపేట : రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటేనే సాధ్యమని మైదుకూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీలో సర్వర్‌ఖాన్ పేటలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు పంచారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా శెట్టిపల్లి రఘురామిరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, మండలం పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మురళిమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి : ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప సిటీ

ప్రజలు ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టాలని వైసిపి కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌బి అంజాద్‌బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం 19వ డివిజన్ కందిపాలెం, పూలసవీధి, గాంధీనగర్, శనేశ్వర ఆలయం, పిఎఫ్ కార్యాలయం , హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీరామ నగర్, ఎర్రముక్కపల్లెలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంజద్ భాషా మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లో 3,500 వ్యాధులను చేర్చి సాయం చేసిన పెద్ద మనసు వైయస్ జగన్ అని తెలిపారు. మనసున్న ముఖ్యమంత్రిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్, వెలిగండ్ల శిరీష, 19వ డివిజన్ వైఎస్ఆర్‌సిపి నాయకులు వెలిగండ్ల లక్ష్మయ్య, వెంకట సుబ్బారెడ్డి, కళ్యా సుధాకర్ పల్లా జయరాం, బేకారి పుష్పాంగద, పట్టెం హేమంత్, రెబ్బ హరినాథ్, కలికిరి వెంకటరమణ, సుధాకర్, శ్యాంసన్, దశరధరామిరెడ్డి, రమేష్ రెడ్డి, జయరాం, రమేష్, అర్జున్, గొట్టిముక్కుల వెంకటరమణ, ఆంజనేయులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రచారంలో ఎస్‌బి అంజాద్‌బాషా, నాయకులు

రాజీనామా పత్రాలను అందజేస్తున్న లక్ష్మీపేట వాలంటీర్లు

20 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - చాపాడు

లక్ష్మీపేట సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 11 మంది, వెదురూరు సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 9మంది వాలంటీర్లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను వాలంటీర్లు ఆయా పంచాయతీ కార్యదర్శులు వెంకట నాయుడు, ప్రతాప్ ద్వారా ఎంపిడిఒ రహంతుల్లాకు అందజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం జగన్మోహన్ రెడ్డి గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని వాలంటీర్లు తెలిపారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశారని, వాటిని ప్రజలకు గుర్తు చేస్తామని తెలిపారు.

నిమ్మనపల్లె : మండలంలో 45 మంది వాలంటీర్లు రాజీనామా చేయగా, శనివారం కొండయ్యగారిపల్లి, సామకోటవారిపల్లి గ్రామాలలో పనిచేస్తున్న మరో 14 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాన్ని ఎంపిడిఒ షౌకత్ కు అందించారు. దీనితో 171 మందికి గాను ఇప్పటివరకు మొత్తం 59 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఎంపిడిఒతెలిపారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రఘునాథ్

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 7వ రోజు శనివారం ముగింపు కార్యక్రమాన్ని ఎద్దుల సుబ్బమ్మ బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ డిఇఒ జి.కృష్ణప్ప, ప్రధానోపాధ్యాయుడు కాశీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడుతూ పిల్లలు వేసవికాలం ఈతకు వెళ్లే క్రమంలో పెద్దలను తోడు తీసుకెళ్లాలన్నారు. వాటర్ టైప్, డ్రై కెమికల్ పౌడర్, కార్బన్ డైఆక్సైడ్, ఫోం అగ్నిమాపక పరికరాలు ఉపయోగించే విధానం ప్రయోగాత్మకంగా చూపించారు. పొగ నుంచి రక్షించుకోవడానికి తడి బట్ట ముఖానికి కట్టు కోవడం ద్వారా, పొగ కణాలు పీల్చకుండా మనలను మనం రక్షించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థుల సమ్మేళనం

- కో-ఆర్డినేటర్ బాలగొండ గంగాధర్

ప్రజాశక్తి - వేంపల్లె



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండేళ్ల క్రితం ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు కో-ఆర్డినేటర్ డాక్టర్ బాలగొండ గంగాధర్ తెలిపారు. వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటలకు విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొదటి సంవత్సర విద్యార్థులకు సంబంధించి పరిచయ కార్యక్రమంతోపాటు అనేక విషయాలను చర్చించనున్నట్లు తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చేరిన ప్రతి విద్యార్థి తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు విచ్చేస్తున్నట్లు బాలగొండ గంగాధర్ తెలిపారు.

చంద్రబాబుతోనే సంక్షేమ పాలన సాధ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్రంలో సంక్షేమ పాలన జరగాలన్నా, రాష్ట్రాభివృద్ధి సాధించాలన్నా ముఖ్యమంత్రిగా చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్త ఏటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మండలం పరిషత్ ఉపాధ్యక్షులు బొగ్గల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సందుల నాగశివారెడ్డి, పత్తూరు ఉపసర్పంచ్ ముత్తూరు రమణ, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి త్రిపురవరం హరినాథ్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

కొండాపురం : ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపురం మండలం చౌటిపల్లి గ్రామంలో శివ నారాయణ రెడ్డి ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్‌డిఎ కూటమి ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. గతంలో గండికోట ముంపువాసులకు అన్ని విధాలా న్యాయం చేసింది తామే అన్నారు. ప్రస్తుత స్థానిక ప్రజా ప్రతినిధులు సమస్యలను గాలికి వదిలేశారన్నారు. మిగిలిన అన్ని సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు సి.భూపేష్‌రెడ్డి, సి.ఆదినారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు పద్మజ, గోరిసెట్టి బాబు, ఎయిర్టెల్ ప్రతాపరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురం :తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజవర్గంలోని రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని పులివెందుల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీటెక్ రవి సోదరులు మారెడ్డి జయభరత్‌రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు అబ్బుగుట్ట రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బలపనూరు, కొత్తపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది రబీ సీజన్‌లో సాగు చేసిన బుడశనగ, మినుము, పెసర, వేరుశనగ పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం రాగానే సాగు చేసిన రైతులను ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. ముందుగా నాయకులకు గ్రామంలో టిడిపి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల కేంద్రం చిన్నమండెంలో నివాసమున్న మహేష్ చిన్నమండెం నుంచి రాయచోటికి బైక్ పై వెళుతుండగా హెచ్‌పి పెట్రోలు బంకు వద్ద ఎదురుగా వస్తున్న నడిగడ్డపల్లెకు చెందిన పెద్దిరెడ్డిని ఢీకొట్టిన స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో పాదచారునికి స్వల్ప గాయాలు కాగా ద్విచక్ర వాహన వాహనదారుడికి తీవ్రగాయాలైనట్లు తెలిపారు. గాయపడిన వారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

అన్నపై కత్తితో దాడి : తీవ్ర గాయాలు

- పొలం గట్టు విషయమై తగాదా

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన రఘునాథరెడ్డిని అతని తమ్ముడు రాజశేఖర్ రెడ్డి బిఎస్ఎన్ఎల్ సమీపం వద్ద శనివారం కత్తితో దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. అన్నదమ్ములిద్దరికి పొలం గట్టు విషయమై తగాదా ఉన్నాయన్నారు. శనివారం ఇప్పట్లలో ఇరువురికి ఘర్షణ జరిగింది. దీంతో పులివెందుల పట్టణంలోని రఘునాథ్‌రెడ్డిపై రాజశేఖర్ రెడ్డి అరటి చెట్లు నరికే కత్తితో దాడి చేశాడు. అన్న రఘునాథరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వారి బంధువులు అతనిని ద్విచక్ర వాహనంలో ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న రఘునాథ్‌రెడ్డి

ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినోత్సవాన్ని టిడిపి నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. టిడిపి రాష్ట్ర ముస్లిం మైనారిటీ మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి సిద్దారం ఖదీరుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ సోదరుడు పుట్టా వెంకట స్వామి, టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, బూత్ ఇన్‌ఛార్జిలు జలీల్, హర్షద్, సునీల్, జాఫర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి వీరయ్య, రమేష్ నాయుడు, ఆసిఫ్, అబ్దుల్లా, గౌస్ లాజం పాల్గొన్నారు.

వేంపల్లె : వేంపల్లె టిడిపి కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి కార్యకర్తల సమక్షంలో మైనార్టీ నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, మహ్మద్ షబ్బీర్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, ఆర్‌వి రమేష్, జయచంద్రారెడ్డి, తెలంగాణ వలి, డివి సుబ్బారెడ్డి, అల్లాబక్ష్, మహమ్మద్ ఇనాయతుల్లా, పీరా సాహెబ్, ఫయాజ్, వేమకుమార్, రెడ్డి కిషోర్, గోగుల మల్లికార్జున, రజనీకాంత్ రెడ్డి, డక్కా రమేష్, మడక శ్రీనివాసులు, ఈశ్వరయ్య, వెంకటయ్య, నాగ సుబ్బయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కలకడ : మండల కేంద్రమైన కలకడలోని టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను పీలేరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ స్థాయి లో కేకును కట్ చేసి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో మండలంలోని టిడిపి కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ఎండలు మండిపోతున్నాయి. విద్యుత్ వాడకం ఎక్కువైంది. ఇలాంటి సమయాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని విద్యుత్‌శాఖ ఎస్‌ఇ ఎస్.రమణ సూచించారు. స్థానిక విద్యుత్ ఇఇ కార్యాలయంలో శనివారం ప్రొద్దుటూరు డివిజన్‌లోని విద్యుత్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగానికి అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలం చెల్లిన విద్యుత్ లైన్లను మార్చాలన్నారు. నీటి పథకాల కొత్త పనులను మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎండల తీవ్ర అధికంగా ఉన్నందున ఒక్క క్షణం కరెంటు పోయినా ప్రజలు భరించే స్థితిలో లేరదన్నారు. విద్యుత్ సమస్యలపై తక్షణం స్పందించాలన్నారు. నిర్దేశించిన ఎన్నికల పోలింగ్ బూత్‌ల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లను ముందస్తుగా మరమ్మతులు చేసుకొని అంతరాయంలేని నిరంతర విద్యుత్ అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏ కార్యాలయంలో కూడా ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. సమావేశంలో ప్రొద్దుటూరు డివిజన్ ఇఇ శ్రీనివాసులరెడ్డి, డిఇఇలు, ప్రొద్దుటూరు, రాజుపాలెం, జమ్మలమడుగు, మైలవరం, ముద్దనూరు, పెద్దముడియం, కొండాపురం, యర్రగుంట్ల, వీరపునాయునిపల్లి, కమలాపురం మండలాల ఎఇలు, జెఇలు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని విద్యుత్ శాఖ సిబ్బందికి ఆ శాఖ ఎస్‌ఇ ఎస్.రమణ సూచించారు.

సమీక్షిస్తున్న ఎస్‌ఇ ఎస్.రమణ

స్థానిక జె.ఎన్.టి.యు కాలేజీ సమావేశ మందిరంలో శనివారం ఆయన పులివెందుల డివిజన్ పరిధిలోని వేంపల్లి, చక్రాయిపేట, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఉదయాన్నే వేంపల్లి మండలంలోని రామిరెడ్డిపల్లిలో జరిగిన విద్యుత్ ప్రమాద సంఘటన తనను చాలా బాధించిందన్నారు. భద్రత నియమాలను పాటించి విలువైన ప్రాణాన్ని కాపాడి ఒక కుటుంబాన్ని నిలబెట్టాలని సూచించారు. అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు నిర్లక్ష్యంతోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో పులివెందుల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీకాంత్, జయసుధాకర్ రెడ్డి, గురుమోహన్ రెడ్డి, ఎఇలు, అకౌంట్స్ అధికారులు, డివిజన్‌లోని ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

నరేష్‌కు కండువా కప్పుతున్న వైసిపి నాయకులు

టిడిపి నుంచి పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని రోటరీ పురానికి చెందిన టిడిపి పట్టణ మాజీ ఉపాధ్యక్షుడు సాకే నరేష్‌కుమార్‌తో సహా 20 కుటుంబాలు పురపాలక ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి, నాయకులు మాజీ శాసనమండలి చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్, ఏపీ పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా పెద్ద ఎత్తున డప్పు వాయిద్యాలతో వైసిపి నాయకులకు సాకే నరేష్‌కుమార్ ఘన స్వాగతం పలికారు. ఇస్లాంపురంలో నివాసముంటున్న చోటుతోపాటు పలు కుటుంబాలు టిడిపిని వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పథకాలకు ఆకర్షితులై టిడిపిని వీడి వైసిపిలో చేరామన్నారు. జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి పులివెందుల రూపురేఖలు మార్చా రన్నారు. జగన్మోహన్‌రెడ్డిని, అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూలు, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కెమెరా హరినాథ్, కడియాల లక్ష్మీనారాయణ, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, వలి, కొంగనపల్లె రవి, పద్మనాభరెడ్డి, బాబయ్య, మాజీ కౌన్సిలర్ కావేటి చలపతి, పాతపాటి విష్ణువర్ధన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : స్థానిక 8వ వార్డులో శనివారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సాయి, వార్డ్ కౌన్సిలర్ శైలజ, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, జయ.. మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, రమణ, జెసిఎస్ ఇంచార్జ్, కౌన్సిలర్ కిషోర్, చంద్రమౌళిలను సత్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వైయస్ మనోహర్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, బలిజ సంఘం నాయ కులు సోపాల వీర, కొంగనపల్లి మురళి కుమార్, తోటం శెట్టి హరికృష్ణ, ఆంజనేయులు, శివయ్య, శేషు, సంఘ నాయకులు, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కో-ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, గంగా మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ బాషా, రంగనాథ స్వామి గుడి చైర్మన్ సుధీకర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఎంపిడిఒగా రహంతుల్లా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు ఎంపిడిఒగా రహంతుల్లా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎర్రగుంట్ల ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహి స్తున్న రహంతుల్లాను ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా ఉన్నతాధికారులు నియమించారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించిన సాధారణ బదిలీలో గత నెలలో కలసపాడు నుంచి చాపాడుకు బదిలీ అయిన మహబూబ్ బీ చిత్తూరుకు బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒ రహంతుల్లా మాట్లాడుతూ మండల పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

నమూనా పాలిసెట్ పరీక్షను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఈ నెల 24న స్థానిక పిఆర్ బాయ్స్ హైస్కూల్‌లో జరిగే నమూనా పాలిసెట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె.సురేంద్రనాథరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలతో రాయించాలని కోరారు. నేరుగా వెళ్లి పరీక్ష రాసే దానికంటే ముందు ఎలా ఉంటుందో తెలుసుకొనుటకు ఈ నమూనా పరీక్ష దోహదపడుతుందన్నారు. విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేస్తారని తెలిపారు. రోటరీ క్లబ్ వారి సహకారంతో రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2వేలు బహుమతిగా ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష రాసేవారు ఈ నెల 22 సాయంత్రం 3.00 గంటల్లోపు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకో వాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పాలిసెట్-2024 హాల్ టికెట్, బాల్ పాయింట్ పెన్, పెన్సిల్, ఎరేజర్, ఎగ్జామ్ పాడ్ తీసుకొని ఉదయం 9.30 గంటలకు ఎగ్జామ్ సెంటర్‌కు రావాలన్నారు. వివరాలకు 94411,04764, 94905 84458,వ 94914 07363 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇల్లూరు, చిన్నదండ్లూరులో గ్రామదర్శిని

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని కలమల్ల స్టేషన్ పరిధిలోని ఇల్లూరు, చిన్న దండ్లూరు గ్రామాల్లో ఎస్‌పి ఆదేశాల మేరకు కొండాపురం సిఐ వేణుగోపాల్, ఎస్‌ఐ సంజీవరెడ్డి శనివారం గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలను రాజకీయ పార్టీల నాయకులు భయభ్రాంతులకు గురిచేయడం, డబ్బులకు ప్రలోభ పెట్టడం వంటి చర్యలపై ఆరా తీశారు. అలాంటి చర్యలు తలెత్తితే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసుల సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఎన్నికల చెక్‌పోస్ట్ ఏర్పాటు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని కలమల్ల, గోపులాపురం, ప్రొద్దుటూరు క్రాస్ రోడ్డు వద్ద నూతన ఎన్నికల చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. శనివారం తహశీల్దార్ సౌభాగ్య లక్ష్మి, కొండాపురం సిఐ వేణుగోపాల్, ఎస్‌ఎస్‌టి చెక్‌పోస్ట్‌ను పరిశీలించారు. వారి ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. ఎన్నికల దృష్ట్యా నగదు తరలింపును అడ్డుకునేందుకే చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

హనుమంత వాహనంపై కోదండరాముడు

ఆకట్టుకున్న కేరళ డప్పు వాయిద్యం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శనివారం రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కళాబృందాల కోలాటాలు ఆకట్టుకున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం నవనీత కష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 నుంచి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. యాత్రికులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 5.00 గంటల నుండి 6.00 గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు హనుమంత వాహనంపై స్వామివారు యాత్రికులకు దర్శనమిచ్చారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ధార్మిక, సంగీత కార్యక్రమాలు భక్తిభావాన్ని పంచాయి. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు, సూపరింటెండెంట్లు హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, విశేష సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో యువతకు పెద్దపీట : 'గడికోట'

ప్రజా శక్తి - రాయచోటి

జగన్ మోహన్ రెడ్డి పాలనలో యువతకు పెద్దపీట వేశారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాటిమాయకుంట దళిత వాడలో40 మందికి పైగా యువకులు టిడిపి, జనసేన పార్టీలను వీడి వైఎస్ఆర్‌సిపిలో చేరారు. వారికి శ్రీకాంత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో పేదలకు, అన్ని వర్గాలకు మేలు జరిగిందన్న నమ్మకంతోనూ, రాయచోటి ప్రాంతం అభివృద్ధి చెందుతున్న ఆలోచనలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు అధికమవుతున్నాయని తెలిపారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇస్తామన్నారు. ముఖ్యంగా యువత అభివృద్ధికి జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఏకకాలంలో 1.50 లక్షల మందికి సచివాలయాలలో శాశ్వత ఉద్యోగాలు, వైద్య ఆరోగ్య శాఖలో 50 వేలు ఉద్యోగాలను జగన్ ప్రభుత్వం నియామకాలు చేపట్టిందన్నారు. పార్టీలో చేరిన వారిలో బుసపోగుల వెంకట రమణ, శివ, మనోహర్, గంపాల చింటు, మహేష్, రెడ్డెయ్య, హరిజన్, నాగేంద్ర, సాయి, రెడ్డిశేఖర్, పురుషోత్తం, అందాల శివ ఉన్నారు.

గ్రామస్తులు, యువకులతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

టిడిపి నుంచి వైసిపిలోకి 40 కుటుంబాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర ఎపిఐఐసి డైరెక్టర్ తంబిల్ల వేణుగోపాల్ రెడ్డి మరియు మార్కెట్ యార్డు చైర్మన్ పోలీస్ మురళి రెడ్డి ఆధ్వర్యంలో పోలి గ్రామ పంచాయతీ శేషన్న గారి పల్లె గ్రామం నుంచి పోలి మాజీ ఉపసర్పంచ్ లింగుట్ల ప్రసాద్ నాయుడు, వారి వర్గం దాదాపు 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శనివారం ఆకేపాడులోని ఆకేపాటి ఎస్టేట్‌లో వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు వైసిపి కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి, రాజంపేట మండల రూరల్ పార్టీ కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్ నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి సుబ్బరాజు, పార్టీ నాయకులు అరిగెల సౌమిత్రి, నాగేశ్వర్ నాయుడు, సురేంద్ర, సుమన్, శేషన్న గారి పల్లె గ్రామస్తులు సుబ్బయ్య, నరసింహులు, పెంచలయ్య, నాగయ్య పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన శేషన్నగారిపల్లె గ్రామస్తులు

డివిజన్లలో పర్యటించిన కమిషనర్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ శనివారం నగరంలోని 2,3,4వ డివిజన్లకు సంబంధించి ఆర్‌కె నగర్, తిలక్ నగర్, ఆచార్యుల కాలనీ, దండోరా కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలలో పర్యటించారు. వానిటేషన్ విభాగ అధికారులు, నగరపాలక సిబ్బందితో కలిసి పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా జీతాలు సరైన సమయానికి అందుతున్నాయని అని ఆరాతీశారు. శానిటేషన్ సెక్రటరీతో మాట్లాడుతూ యూనిఫాం, ఐడి కార్డు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తిలక్ నగర్ ప్రజలు రోడ్డు, కాలువలు అవసరమని కోరారు. త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న పవన్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

ప్రజాశక్తి-మదనపల్లి

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలసి పనిచేయాలని మదనపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్.రెడ్డి సాహెబ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో వారు సమావేశం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలపై వారు దిశా నిర్దేశం చేశారు. మదనపల్లె నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఏకపక్షం అని ధీమా వ్యక్తం చేశారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అగ్నిమాపక అధికారి పి. అనిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ఉన్న మెప్మా సిఎంఒ, మహిళా సంఘాలు, డ్వాక్రా మహిళలకు ప్రతినిత్యం జరిగే గ్యాస్ వైరు, ఎలక్ట్రిక్ షాట్ సర్క్యూట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101 సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఎం.వెంకటరామిరెడ్డి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సుధా లావణ్యకు వైవీయూ డాక్టరేట్

ప్రజాశక్తి - కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయం మనోవిజ్ఞాన శాస్త్ర శాఖ స్కాలర్ డి.సుధా లావణ్యకు వైవీయూ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ వి.లాజర్ పర్యవేక్షణలో 'వంధ్యత్వం ఉన్న మహిళల్లో వైవాహిక సర్దుబాటు, మానసిక ఆరోగ్యంపై ఒత్తిడి, జీవన నాణ్యత ప్రభావం' అనే అంశం పై పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పించారు. వైవీయూ విసి ఆచార్యులు చింతా సుధాకర్ మార్గదర్శకంలో నియమితులైన నిపుణుల బృందం సుధా లావణ్యరూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ ధవీకరించారు. డాక్టర్ ప్రొసీడింగ్స్‌ను వైవీయూ పరీక్ష నిర్వహణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్‌రెడ్డి జారీ చేశారు. పరిశోధకురాలు లావణ్య రాసిన పలు పరిశోధన పత్రాలు ప్రముఖ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా పరిశోధకురాలును వైవీయూ విసి, రిజిస్ట్రార్ వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ షావలిఖాన్, సైకాలజీ శాఖ ఆచార్యులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందించారు.

మరపురాని మహనీయులు బిషప్ అరుళయ్య

ప్రజాశక్తి - కడప అర్బన్ : మరపురాని మహనీయులు బిషప్ అరుళయ్య అని శాంతిసేవా సొసైటీ వ్యవస్థాపకులు ప్రసాద్ అన్నారు. శనివారం బిషప్ అరుళయ్య 47వ అభిషేక వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కడప, చిత్తూరు జిల్లాలో ఎనలేని సేవలు చేశారని పేర్కొన్నారు. 21 సంవత్సరాలు బిషప్‌గా సేవలు అందించారని తెలిపారు. ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు అరుళయ్య సేవలు స్ఫూర్తిదాయకమని చెప్పారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, సాయి, పావని, స్రవంతి, అమృత పాల్గొన్నారు.

22న ఎర్త్‌డే

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎపి నేషనల్ గ్రీన్ కార్పస్ డైరెక్టర్ విజయవాడ వారి ఆదేశాలమేరకు ఈ నెల 22న ఎర్త్ డే - 2024 నిర్వహించాలని డిఇఒ అనురాధ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. పార్టీనే వారి జాబితా, ఎంపికైన వారి జాబితా, డ్యాకుమెంటేషన్ ఫోటోలు ఈ నెల 22 సాయంత్రంలోపు జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట రమణయ్య వాట్సప్ నంబరు 7893699160కు పంపాలని పేర్కొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో, కడప

ఇ.పి.నెం.102/2021,

ఆర్బిట్రేషన్ కేసు నెం.507/2012

మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కడప-1, రెప్రజెంటెడ్ బై జి.పి.ఏ హోల్డరు ఎ.వెంకటయ్య, తండ్రి ఏ.వెంకటస్వామి, వయస్సు 38 సం॥లు, డివిజనల్ మేనేజర్ వలన జీవనం, డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, జయ నగర్, కడప-2, కడప జిల్లా ... **పిటీషనరు / డిక్రీ హోల్డరు**

వర్సెస్

ఎ.రాజ, తండ్రి ఎ.చిన్నయ్య, వయస్సు 27 సం॥లు, నివాసం డోర్ నెం.9/137-2-1, సాయిపేట, కడప

... రెస్పాండెంట్/ జెడిఆర్ నెం.1

1వ రెస్పాండెంట్/1వ జెడిఆర్ నెం.1కు నోటీసు

పై కనిన డిక్రీ హోల్డరు పై ఇ.పి.లో కనిన ఆర్బిట్రేషన్‌లో కనీస అవార్డులో కనీస మొత్తం రూ.1,99,983/- రాబట్టు కొనుటకు పై ఇ.పిని 1వ రెస్పాండెంట్ పైన సలిపి వున్నారు. కావున పైన కనిన రాజశ్రీ కోర్టులో 1వ రెస్పాండెంట్ హాజరుగుటకు గాను తేది: 23.04.2024న ఉదయము 10.30గం॥లకు స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొన వలయును. మీరు హాజరుకానంతట మీ పరోక్షమున తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎం.సుధాకర్ బాబ్జీ, అడ్వకేట్, కడప

NOTICE

As per instructions of my client Manager, REPCO Home Finance Ltd., 42 / 452-8-1, First Floor, Vasavi Plaza, Opp: Union Bank of India, NGO Colony, Kadapa City, Y.S.R. District, I hereby issuing following legal notice that.

My client states that both of you i.e., 1. Mrs. B.Nandini w/ o B. Reddaiah, 2. Mr. B. Reddaiah, S/o- B.Gangaiah, C/O. Moksha Dairy,D.No-1/33, Chitlur, Ramapuram Mandal, Kadapa -516175, defaulters of Home loan of REPCO Home Finance Ltd. My client had initiated Sec. 14 of SARFESI Act. 2002, and learned Commissioner in Crl. M.P.No. 289 / 2022 on the file of Hon'ble Judicial Magistrate-cum-Principal Senior Sessions Judge, Kadapa., In that commission the learned advocate commissioner has recorded statement of inventory articles and same is seized put in the same premises and seize the property.

My client further states that this is a final notice to both of you if you come forward and obtain an inventory articles within 7 days. Otherwise, my client will sell an inventory articles as per the proceedings of REPCO Home Finance Ltd., and deposit the sale proceeds property in your Account.

SCHEDULE OF THE PROPERTY

All that piece and parcel of property situated at Kadapa District, Patha Kadapa, Hamlet old ward No.14 Corporation ward No.35, Nearest D.No 35/ 102-24-1, Devuni Kadapa, Ukkayapalli Villa ge Fields, Sy. No 502/1, 502/2, 503/1, in plot no 37, 38, 39, & 40, in this plot No. 37 with an extent Ac.0.02 cents and 945 Sq, Links with building constructed thereon and boundaries as follows.

Boundaries: East: Plot No.60 site, West: 25 feet wide road North: Plot no.37 some part of the site & plot no.38, South: Kalava.

G. VENKATESWARA REDDY
Advocate,
Kadapa.

CHANGE OF NAME

I Shaik Muni (old name) W/o Shaik Chan basha R/o 4-67/Z-11, Usman Nagar, Rajampeta, Annamaiah Dt. A.P. I have been changed my name as Shaik Munni (New Name) W/o Shaik Chan basha.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 176/2022

O.S.No.96 of 2013

వై.ఆనంద్ మరియు వగైరాలు. **...పిటిషనర్స్/వాదులు**

Vs

డి.సలార్ సాహెబ్ మరియు వగైరాలు.

...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

రెస్పాండెంట్స్/ ప్రతివాదులకు నోటీసు

రెస్పాండెంట్స్/ప్రతివాదులు 1 నుండి 3:

1. డి.సలార్ సాహెబ్, S/o మొహమ్మద్ హనీఫ్,
2. డి.ఇక్బాల్ మహమ్మద్, S/o మొహమ్మద్ హనీఫ్,
3. డి.ముబారక్, S/o మొహమ్మద్ హనీఫ్, 1 టు 3 r/at దిగువ వీధి (జండామాను వీధి), కలకడ గ్రామం, పోస్ట్, మండలం, అన్నమయ్య జిల్లా.

పై కనిన వాదులు దాఖలుచేసిన పై పిటిషన్లో మీ హాజరు నిమిత్తమై తేది: 02.05.2024న వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని కోర్టు నందు తేది:02.05.2024న ఉదయం 10.30గంటలకు పై కోర్టు ఎదుట హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

//By Court Order//

ఎ.వి.బాలసుబ్రమణ్యం, B.Com.,B.L.,
న్యాయవాది, పీలేరు.

రాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

EPNO 7/ 2023

OS NO 225 / 2010

జి.కృష్ణవేణి అలియాస్ కృష్ణవేణమ్మ, భర్త గోపాల్, వయసు 47 సంవత్సరాలు, హిందూ, డోర్ నెంబర్ 27/92, వసంతపేట, ప్రొద్దుటూరు. **...పిటిషనర్**

వర్సెస్

ఎస్ గంగాధర ప్రసాద్ తండ్రి, సంకారపు లక్షుమయ్య, రిటైర్డ్ ఉద్యోగి, వయసు 57 సంవత్సరాలు, హిందూ, డోర్ నెంబర్ 4 /822, అరవింద నగర్ ఆర్టీసీ ఎదురుగా, అవుట్ గేట్, కడప సిటీ. **...రెస్పాండెంట్**

నోటీస్

ఈపి నంబర్ 7/2023కు డిహెచ్ఆర్-పిటిషనరుకు షెడ్యూలు ఆస్తి స్వాధీనం కోరి దాఖలు చేసినారు. అట్టి ఈపీ లో, రెస్పాండెంట్, జేడిఆర్ అయిన నీవు హాజరవుటకు వాయిదా 16-5-2024న ఉదయం 10:30 గంటలకు రాజశ్రీ కోర్టు నందు హాజరు కావలెను. లేనంతట మీకు పరోక్షంలో తీర్మానించబడును.

వాయిదా తేదీ 16-5-2024

బి.సుబ్బారెడ్డి
అడ్వకేట్,
ప్రొద్దుటూరు.

మాట్లాడుతున్న బత్యాల చెంగల్రాయుడు

టికెట్ కోసం ప్రయత్నిస్తా : 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నుంచి పిలుపు వచ్చిందని, ఆయన్ను కలిసి తనకు జరిగిన నష్టం కార్యకర్తలకు జరిగిన కష్టాన్ని వివరించి రాజంపేట అసెంబ్లీ టికెట్ దక్కే విధంగా ప్రయత్నం చేస్తానే తప్ప పార్టీ వీడే ప్రసక్తి లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్రాయుడు అన్నారు. శనివారం బత్యాల భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన ఆరోపణలన్నీ వదంతులేనని తెలిపారు. 2019 ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయినా, రాజంపేట నియోజకవర్గాన్ని గానీ, కార్యకర్తలను గానీ వీడకుండా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేశానని పేర్కొన్నారు. తనకు రావలసిన ఎమ్మెల్యే టికెట్ రాయచోటికి కేటాయించడం తనను బాధించిందన్నారు. టిడిపిని వీడే సమయంలో మేడా మల్లిఖార్జునరెడ్డి గంజాయి వనంతో పోల్చాడని, నేడు ఈ గంజాయి వనానికి తులసి మొక్కలు వలసలు వస్తున్నాయని తెలిపారు. చంద్రబాబుతో సమావేశం అనంతరం తన భవిష్యత్తు కార్యాచరణ తెలియజేస్తానన్నారు.

దాహం..దాహం

ప్రజా'దృష్టి'

దాహం కేకలు మిన్నంటాయి. గతేడాదిగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో కడప, అన్నమయ్య జిల్లాల్లో తాగునీటి ఎద్దడి తరుముకొస్తోంది. కడప జిల్లాలోని 36 మండలాల్లో 29 మండలాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తింది. కడప జిల్లాలోని 12 మండలాలు, అన్నమయ్య జిల్లాలో తొమ్మిది మండలాల్లో తాగునీటి సమస్య తాండవం చేస్తోంది. ఇటువంటి కరువు పీడిత పరిస్థితులను కలెక్టర్లు ముందుగానే అంచనా వేసి నిధుల్ని తెప్పించడంలో విఫలం కావడం ఆందోళన కలిగిస్తోంది. 20 రోజుల కిందట ఆర్‌డబ్ల్యుఎస్ ప్రతిపాదనల్ని పంపించినప్పటికీ పాలకుల్లో చలనం లేకపోవడం బాధ్యతారాహితమనే చెప్పాలి. తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో కార్పొరేషన్ కమిషనర్ స్పందించి గండికోట నుంచి రెండు టిఎంసిలు విడుదలకు చొరవ తీసుకుని సరిపోయింది. లేనిపక్షంలో తాగునీటి ఎద్దడిని కడప, అన్నమయ్య జిల్లాలను అనుభవించే అవకాశం ఉండేది. ఇటువంటి విషమ పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి తాగునీటి ఎద్దడి నివారణకు నిధుల విడుదలలో తాత్సారం చేయడం హేయనీయం. నిధుల విడు దల ఆలస్యమైన నేపథ్యంలో జిల్లాలోని పంచాయతీలు తమ నిధుల సహాయంతో తాగునీటి సమస్యను అధిగమించాలని సూచించింది. నిధులు విడుదలయ్యే వరకు ట్రాన్స్‌పోర్టేషన్ చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఒంటిమిట్ట మండలం తప్పిటవారిపల్లి, జమ్మలమడుగు, అన్నమయ్య జిల్లా గాలివీడు తదితర మండలాల్లోని మారుమూల ప్రాంతాలకు చెందిన గ్రామీణులు సుదూరు ప్రాంతాల్లోని ఏటి, అటవీ ప్రాంతాల్లోని చెలిమల వైపు పరుగులు తీయడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కా రానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంతటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన రోజుల్లో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంలో మీనమేషాలు లెక్కించడం ఆందోళన కలిగిస్తోంది. కరువు పీడిత సీమలో తాగునీటిని గుటకలు వేయడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం. ఇటువంటి దుర్భిక్ష పరిస్థితులను అంచనా వేయడం, తాగు, సాగు నీటి అవసరాలు, వాటి సమస్యల్ని ముందుగానే అంచనా వేసి, వాటిని పరిష్కరించి, దాని తీవ్రతను విస్తృతిని అడ్డుకోవడం వంటి దూరదృష్టి కలిగి ఉండాలి. ఇంతటితో ఆగకుండా భవిష్యత్‌లో ఇటు వంటి సమస్యలు తలెత్తితే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి. భవిష్యత్‌లో ఇటువంటి సమస్యలు ఎదురైతే ఏమి చేయాలి, ఎలా అధిగమించాలనే అంశాలపై సన్నద్ధతకు సంబంధించిన ప్రక్రియను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవ సరం ఎంతైనా ఉందని చెప్పాలి.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

రాజంపేట అసెంబ్లీకి ఇండియా వేదిక అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్ నామినేషన్

నామినేషన్ దాఖలు చేస్తున్న బుక్కే విశ్వనాథనాయక్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఇండియా వేదిక బలపరిచిన సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్‌ను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి థియేటర్ వరకు వామపక్ష నాయకులు ర్యాలీగా వెళ్లి బొక్కే విశ్వనాథ్ నాయక్ నామినేషన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పరిపాలిస్తున్న బిజెపి, వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. ఇనేళ్ల పాలకులు రాజంపేటకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని, ఎక్కడైనా ఒక పరిశ్రమ అయినా పెట్టారా..., ఏ ఒక్కరికైనా ఉపాధి అవకాశాలు చూపించారా అని ప్రశ్నించారు. రైతులకు అవసరమయ్యే గిడ్డంగులు కట్టించారా, యువతకు నైపుణ్య శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారా, విదేశాలకు వెళ్లే యువతను వెళ్లకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు ఏమన్నా కల్పించారా అని పేర్కొన్నారు. నందలూరు ప్రాంతంలో మూసివేసిన ఆల్విన్ పరిశ్రమ తెరిపించారా అని ప్రశ్నించారు. రాజంపేటకు వచ్చినటువంటి వైద్య కళాశాలను సైతం మరొక ప్రాంతానికి తరలించుకుపోతే పాలకులు కళ్ళు మూసుకొని చూస్తూ చేతులు ముడుచుకున్నారు తప్ప అడ్డుకున్న పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్రంలో జగన్ పాలనలో అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారని, మోడీతో జతకట్టి రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఎల్.నారాయణ, జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.రాధాకృష్ణ, ఎం.శివరామకృష్ణ దేవరా, సాంబశివ, సిద్దిగల శ్రీనివాసులు, మురళి, సుధీర్, తోపు కృష్ణప్ప, మనోహర్ రెడ్డి, జ్యోతి చిన్నయ్య, మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రమ్మ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగోల మణి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, సిపిఎం నాయకులు నరసయ్య, సురేష్, రమణ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, వేణుగోపాల్‌రెడ్డి, అన్ని ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి రూ.27 వేల కోట్లు ఖర్చు చేశాం : 'పెద్దిరెడ్డి'

మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రంలో ఒక విద్యారంగానికే రూ.27 వేల కోట్లు నిధులు ఖర్చు చేశామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రాజ్ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసిపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ప్రతిపక్షాలు రాష్ట్రంలో అభివ ృద్ధి జరగలేదంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన మొదటి సమావేశంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు నాంది పలికారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసి అందులో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశాల ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేశారని,15,600 గ్రామ వార్డు సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాలు నిర్మించామని ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. పేదరికమే కొలబద్ధగా చేసుకుని సంక్షేమ పథకాలను పార్టీలు, కులమత భేదాలకు అతీతంగా అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. షర్మిల, చంద్రబాబు స్క్రిప్టును చదువుతోందని ఆరోపించారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు అందే సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు హేమన వర్మ, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, రైతు సలహా మండలి జిల్లా చైర్మన్ సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, ఉప సర్పంచ్ తోటశివ సాయి, సయ్యద్ ఆదాం, సిద్దయ్య, అంబటి మురళి, అబ్దుల్ సలాం,సుధాకర్ రాజు, రమేష్, అరుణ, రాజేశ్వరి, నాగమణి, శారద పాల్గొన్నారు.

హంసవాహనంపై రామచంద్రుడు

- ధ్వజారోహణంతో ముగిసిన పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలు
- కోలాహలంగా వసంతోత్సవం
- భక్తిశ్రద్ధలతో చక్రస్నానం

హంసవాహనంపై విహరిస్తున్న ముగ్ధమనోహర రామచంద్రుడు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ముగ్ధమనోహర రామచంద్రుడు హంస వాహనాన్ని అధిరోహించి, భక్తులను కటాక్షించారు. వేకువజామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకు స్వామివారికి వసంతోత్సవం నిర్వహించి, తిరుమాడవీధుల్లో విహరింపజేస్తూ కోలాహలంగా భక్తులు వసంతోత్సవం జరుపుకున్నారు. సీతా రామలక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. ముగ్ధమనోహరంగా అలంకరించిన దేవదేవుడిని రాత్రి 8 గంటలకు హంసవాహనంపై అధిష్టింపజేసి తిరుమాడవీధుల్లో ఊరేగించారు. మహిళలు నేతిదీపాలతో స్వాగతం పలుకుతూ కర్పూరహారతులు ఇచ్చి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రాత్రి 10గంటలకు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ధ్వజావరోహణ కార్యక్రమంతో శ్రీ పట్టాభిరాముడి శ్రీక్రోధి నామ సంవత్సర సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో భక్తులు, రామభక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామాంజులు

ప్రయివేట్ ఆస్పత్రుల్లో రోగులకు భద్రత కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రయివేట్ అసుపత్రులలో రోగులకు భద్రత కల్పించాలని సిపియం పార్టి జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాయచోటి జిల్లా కేంద్రం కావడంతో ఎటువంటి అనుమతులు లేకుండా ఇస్టానుసరం వీధికొక ప్రయివేట్ ఆసుపత్రి ఏర్పాటు చేసుకుని ధనార్జనే ధ్యేయంగా రోగులకు సౌకర్యం లేకుండా ఉంటున్నాయని జిల్లా ఉన్నతాధికార యంత్రాంగం నిద్రమత్తు కారణంగా రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న మదనపల్లి రోడ్‌లోని ఓ ప్రైయివేట్ ఆసుపత్రిలో లిఫ్ట్ కూలిపోవడం రోగులకు కాళ్ళు చేతులు విరగడం బాధాకరమన్నారు. ఇప్పటికి అనేక ఆస్పత్రుల్లో తగినంత రూములు ఫైర్ సేఫ్టీతో పాటు బాత్ రూమ్‌లు, ల్యాబ్‌లు లేవని అర్హత లేని వారి చేత తక్కువ జీతం తో వైద్యం చేయిస్తూ ఉన్నారని, తనికీలు లేకపోవడం వారికి మరింత దోపిడీ చేస్తూ ఉన్నారని తెలి పారు. అనుమతి లేని ఆస్పత్రులను రద్దు చేయాలని వారిపై కేసులను నమోదు చేయా లని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రయివేట్ ఆస్పత్రుల్లో రోగుల సౌకర్యాలు మీద ఆందోళనలను చేస్థామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకలు రామచంద్ర, నాగభూషణం, వెంకటరమణ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలవాలి : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి

సిఎం జగన్ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి మండలం లోని వరిగ, కాటిమాయకుంట గ్రామ పంచాయతీలలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరిగ గ్రామంలోని చౌటపల్లె, శెట్టివాండ్లపల్లె, వరిగ దళితవాడ, వరిగ కస్పా, బలిజపల్లె, కురవపల్లె, కాటిమాయకుంట పంచాయతీలోని కురవపల్లె, దళితవాడ, రాజులపల్లె తదితర గ్రామాల్లో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో జరిగిన మేలును వివరిస్తూ, మరింత సంక్షేమ, అభివృద్ధి పాలన అందాలంటే జగన్‌ను మరోసారి సిఎంను చేయాలని ఇంటింటా ప్రజలకు శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న తనకు, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి వెంకటేశ్వరరెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటేసు, శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఖాదర్ వలీ, రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకట్రామి రెడ్డి, వెంకటేశ్వర్లు, సహదేవ రెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, మాధవరం సర్పంచ్ దివాన్, పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి